సరిగంచు చీరగట్టి బొమ్మంచు రైక తొడిగి ||2||

జలసాగ నాతో రాయే వయ్యారి ముద్దులగుమ్మసినిమాకు పోదాం లేవే గయ్యాళి రంగుల బొమ్మ

నిలపర చిన్నోడో నీ సోకు నీ ఠీకు ఏడసేర్చినావురో ఈ నీటు ఈ గోటు

మింగమెతుకు లేదాయె మీసాలకు సెంటాయె ||2||

ఏటేటా బిడ్డాయె ఓపిక ఉడిగీ పోయే ఇంట్లో ఈగలమోత బయట పల్లకి మోత

నిలపర చిన్నోడో నీ సోకు నీ ఠీకు ఏడసేర్చినావురో ఈ నీటు ఈ గోటు

సంపాదన జేసుకోను సత్తావున్నది సక్కనైన సుక్కనాకు పక్కనున్నాది ||2||

సామి సల్లగా జూసి సంతువున్నాది ఇంతకన్న సొర్గమంటే ఎక్కడున్నాది

నిలపవే నారాణీ నీకేల భయమింక ఆపవె బరాణీ అల్లిబిల్లి కూతలింక

కనంగానే ఏమాయె గాలికి వదిలావాయె ||2||

బిడ్డలంటె పట్టదాయె చదువు గొడవ ఎత్తవాయె

బండ చాకిరితో వాళ్ల బతుకే తెల్లారిపోయె

నిలపర చిన్నోడో నీ సోకు నీ ఠీకు ఏడసేర్చినావురో ఈ నీటు ఈ గోటు

సంతానం పెరక్కుండ సూసుకుందామె సంసారం సాగుమానం సేసుకుందామె ||2||

సిల్లరంత కూడబెట్టి దాచుకుందామె పిల్లగోళ్ళ సదువులకు వాడుకుందామె

నిజమేనె రాణి నువ్వు చూపిన బాట ఇంటానులేవే ఇక మీద నీ మాట

సంతోషమే..సంతోషమే..సింతలేని కాపురమే శ్రీరంగమే.. ఆలుమగలు ఒక్కటైతే ఆనందమే..|| 2 ||



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org